నూతన సంవత్సర శుభాకాంక్షలు



సంతనూతలపాడు: నూతన సంవత్సరాన్ని నియోజకవర్గ ప్రజలు ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డిలు నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



ఒంగోలు సిటీ: నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఒంగోలు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ చుండూరు రవిబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు మంగళవారం తెలిపారు. రాబోయే 2025 నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ఉండాలని ఆకాంక్షించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ

కొత్తపట్నం: మండలంలో ఉన్న కొత్తపట్నం, ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి టి.వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ విభాగం, ఐపీ విభాగం, డెలివరీ గది పీహెచ్‌లో అన్ని విభాగాలను పరిశీలించి అన్ని బాగా ఉండంతో సంతృప్తి వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నాడు–నేడు నిధులతో కార్పొరేట్ హాస్పిటల్‌లా తీర్చిదిద్దడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడారు. లేబరేటరీ విభాగంలో ఎన్ని రకాల పరీక్షలు చేస్తారని ల్యాబ్ టెక్నీషియన్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అన్ని విభాగాలను తనిఖీ చేశారు. వ్యాక్సిన్ లేబర్ రూము, ఫార్మసీ వివిధ రకాల విభాగాలను తనిఖీ చేశారు. గర్భిణులకు సంబంధించి జరుగుతున్న



రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు

రక్త పరీక్షల వివరాలు, పీయూఎస్‌యూఏ పథకం అమలు, రోగులకు అందించే మందులు వివరాలు, పీహెచ్‌లో జరుగుతున్న కాన్పుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గర్భిణులకు అన్ని పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గర్భం దాల్చిన మొదటి నుంచి మెడికల్ సిబ్బంది పర్యవేక్షణలో ఉండాలన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే చేయాలని ఆదేశించారు. ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజన్‌లో వృద్ధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచి అధికారులు సత్వరమే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం రాజుపాలెంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ సందర్శించారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం అమలు తీరును పరిశీలించారు. ఏఎన్‌ఎంలు, ఎన్‌సీడీ సీడీ, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాంను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ పి.రమ్య దీపిన, డాక్టర్ ఎస్.నవ్యారెడ్డి, ఎఫ్‌డీపీ డాక్టర్ కె.నాగార్జున, సీహెచ్‌వో ఓంకార్, సూపర్‌వైజర్లు స్టాఫ్ నర్సులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు చెంచయ్య, చిన్నాదేవిలకు సత్కారం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డిప్యూటీ డీఈఓ, ఉపాధ్యాయులు

సంతనూతలపాడు: స్థానిక హైస్కూల్లో మంగళవారం జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.చెంచయ్య, ఎస్.చిన్నాదేవిలను ఒంగోలు డిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వర్, ఎంఈఓ డి.వెంకారెడ్డి, హెచ్‌ఎం ఎం.ప్రమోద, పలువురు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. విద్యారంగ అభ్యున్నతికి కృషి చేసి పదవీ విరమణ చేస్తున్న ఉపాధ్యాయులు చెంచయ్య, చిన్నాదేవిల సేవలను కొనియాడారు. రిటైర్డ్ ఎంఈఓ చంద్రశేఖర్, రిటైర్డ్ హెచ్‌ఎంలు రామారావు, బాలాజీ, ఆలూరు హైస్కూల్ హెచ్‌ఎం కేసీహెచ్వీ సుబ్బారావు, విద్యా కమిటీ చైర్మన్ ఆళ్ల చెరువు ధనలక్ష్మి, విద్యా కమిటీ మెంబర్ పావులూరి నారాయణస్వామి చౌదరి, హెచ్‌ఎం రామాంజనేయులు, ఒంగోలు వీఎస్జీ స్కూల్ కరస్పాండెంట్ కె.మాధవరావు, పీడీలు శ్రీనివాసరెడ్డి, మల్లికారాణి, స్టాఫ్ సెక్రటరీ వి.మాధవీలత పాల్గొన్నారు. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, మండల టీఎస్టీయూసీ అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షుడు బొడ్డు శంకర్బాబు, నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, కొప్పోలు శ్రీనివాసరావు, ఎస్.ఝాన్సీ, చెంచయ్య, చిన్నాదేవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత

కొత్తపట్నం: విద్యార్థుల్లో సృజనాత్మకతను వైజ్ఞానిక ప్రదర్శనలు వెలికి తీస్తాయని మండల విద్యాశాఖ అధికారిని 1, 2 టి.తులసీ కుమారి, పద్మావతి అన్నారు. స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అబ్దుల్ కలాం వైజ్ఞానిక ప్రాంగణంలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు హెచ్‌ఎం ఎం.శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. 30 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. వ్యక్తిగతంగా 11, గ్రూప్‌గా 17, ఉపాధ్యాయుల తరఫున 2 ప్రదర్శించారు. ఉపాధ్యాయుల విభాగంలో మొదటి స్థానం సైన్స్ డిక్షనరీ ఆన్‌లైన్ సైన్స్ గేమ్.. జెడ్పీహెచ్‌ఎస్ ఈతముక్కల, రెండో స్థానం గణితంపై ఆకారాలు, అకృతులు ఓరిగమీ ప్రదర్శనకు గాను.. జెడ్పీహెచ్‌ఎస్ కొత్తపట్నం, విద్యార్థుల విభాగంలో సింగిల్ విభాగంలో మొదటి స్థానం కేజీబీవీ.. ద్వితీయ స్థానం త్రీడీ ఒలోగమీ ప్రొజెక్టర్.. అల్లూరు, గ్రూపు విభాగంలో మొదటి స్థానం డోంట్ వర్రి బాస్ ఐయాం హియర్, అల్లూరు.. ఆటోమేటిక్ ప్రొటెక్షన్ ఆఫ్ క్లాత్ జెడ్పీహెచ్‌ఎస్ కొత్తపట్నం.. జనవరి 3న జరిగే జిల్లా స్థా వైజ్ఞాని ప్రదర్శనలో హాజరు కవాల్సి ఉంటుందన్నారు. న్యాయ నిర్ణేతలుగా తిరుపతయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వైజ్ఞానిక ప్రదర్శలను పరిశీలిస్తున్న ఎంఈవో 1, 2 తులసి, పద్మావతి, హెచ్‌ఎం శ్రీదేవి

నేత్ర శిబిరం విజయవంతం

ఒంగోలు సిటీ: లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం ఆధ్వర్యంలో మోడరన్ ఐ హస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ వారి సహకారంతో స్థానిక రాంనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి, డాక్టరు అర్పణ షాఫర్ ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలని సూచించారు. చిన్నపిల్లల్లో వచ్చే ఇబ్బందుల్లో కంటికి సంబంధించినవే ఎక్కువ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజరు శ్రీనివాసరావు, సిబ్బంది కిరణ్‌కుమార్, ఉదయ్‌కుమార్, ప్రసాద్, మధు, సిబ్బంది, క్లబ్ అధ్యక్షులు లయన్ చిట్టిబాబు, కార్యదర్శి డాక్టరు మీరావలి, కోశాధికారి లయన్ దాసరి కరుణాకర్, క్లబ్ గైడింగ్ లయన్ డాక్టరు షాకీర్, క్లబ్ పూర్వ అధ్యక్షులు లయన్ డాక్టరు లంకా ప్రసన్నకుమార్, సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించని మంత్రులు రాజీనామా చేయాలి

సంతనూతలపాడు: రాజ్యాంగాన్ని గౌరవించని మంత్రులు ఆ పదవిలో కొనసాగడం తగదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గుమ్మళంపాడు అంబేడ్కర్ విగ్రహం ఎదుట మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానపరిచిన హోం మంత్రి అమిత్ షా వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ సంఘ పరివార్ ఆలోచన విధానాన్ని భారతదేశంలో అమలు చేసేందుకు పూనుకున్న నేపథ్యంలో రాజ్యాంగ విలువలను దాని గొప్పతనాన్ని బలహీన పరిచి భారతదేశానికి మనువాద సంస్కృతిని తీసుకురావాలని జరుగుతున్న కుట్రలో భాగంగానే మత విద్వేషాలు రెచ్చగొట్టి మారణ హోమం రగిలిస్తున్నారన్నారు. మహిళలను అత్యాచారాలకు, హత్యలకు గురి చేస్తున్నారన్నారు. దళిత బహుజన వర్గాలను అభద్రతా భావానికి గురి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో రిజర్వేషన్లు స్వేచ్ఛ సామరస్యం లౌకిక తత్వం ఫెడరలిజం లాంటి విలువలకు తావు లేకుండా అధ్యక్ష తరహా పాలనను తీసుకొచ్చే ప్రయత్నంలో జెమిలీ ఎన్నికలు, ఒకే భాష, ఒకే పన్ను విధానం లాంటివి ముందుకు తెస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, అందుకు లౌకికవాదులు, అభ్యుదయవాదులు, దళిత బహుజన వర్గాలు ఐక్యంగా ఉండి కాపాడుకోవాలని కోరారు. ఉక్కెర రాజు, ఎస్.బాలకోటయ్య, టి.సుగుణరావు, ఎస్.విజయ్‌కుమార్, పి. కోటేశ్వరరావు, పాలేటి ఆంజనేయులు, టి.నాగేశ్వరరావు, ఏ. సుబ్బారావు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఉత్సాహంగా సైన్స్ ఫెయిర్



సైన్స్ ఫెయిర్ ను తిలకిస్తున్న ఎంఈఓ-2 వెంకారెడ్డి

సంతనూతలపాడు: స్థానిక హైస్కూల్లో మంగళవారం మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఉత్సహంగా జరిగింది. మండలంలోని వివిధ హైస్కూల్స్ నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న అతిథులకు, సైన్స్ ఎగ్జిబిషన్ చూపరులకు ఆసక్తి కలిగించాయి. కార్యక్రమంలో సేవ సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఎన్నారై, పూర్వ విద్యార్థి పాతూరి సంపత్ హాజరై సైన్స్ ఎగ్జిబిషన్ తిలకించి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్‌కు కావాల్సిన ఫండింగ్ సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంఈఓ డి.వెంకారెడ్డి, హెచ్‌ఎం ఎం.ప్రమోద, పీడీ మల్లికారాణి, శ్రీనివాసరెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు, ట్రస్ట్ వైస్ చైర్మన్ నారాయణస్వామి చౌదరి పాల్గొన్నారు.



బండ్లమిట్ట హైస్కూల్‌లో మెమెంటోలు అందజేస్తున్న ఎంఈఓ సరస్వతి

బండ్లమిట్ట హైస్కూల్‌లో...

ఒంగోలు సిటీ: మండలంలోని సైన్స్ ఫెయిర్‌ను గవర్నమెంట్ గరల్స్ హైస్కూల్ బండ్లమిట్టలో మంగళవారం నిర్వహించినట్లు ఎంఈఓ సరస్వతి తెలిపారు. 12 స్కూల్స్ వారు 26 ప్రాజెక్టులతో పాల్గొన్నట్లు తెలిపారు. వ్యక్తిగత విభాగంలో ఏఎస్‌ఆర్ హైస్కూల్ త్రోవగుంట విద్యార్థి ఇ.జస్వంత్ ప్రాజెక్టుకు మొదటి బహుమతి, గ్రూప్ లెవెల్‌లో జెడ్పీ హైస్కూల్ ముక్తినూతలపాడు విద్యార్థులు ఆర్.అబ్రహం లింకన్, అభిలాష్‌లు.. ఆటోమెటిక్ ఫైర్ సేఫ్టీ హౌస్ ప్రాజెక్టు నకు మొదటి బహుమతి, టీచర్ ఎగ్జిబిట్ లెవెల్‌లో ఏ.అనిత మొదటి బహుమతిని పొందారని తెలిపారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి



బాలసదన్‌ను పరిశీలిస్తున్న న్యాయమూర్తి అమ్మనరాజా

ఒంగోలు సిటీ: చిన్నతనం నుంచి విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చునని మొదటి అదనపు జిల్లా ఇన్‌చార్జ్ న్యాయమూర్తి, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి డి.అమ్మనరాజా అన్నారు. మంగళవారం ఒంగోలులోని బాలసదన్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న భోజన వసతి, సదుపాయాలు పరిశీలించారు. చట్టపరంగా విద్యార్థులకు అవసరమైన న్యాయసహాయాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ హెన సుజన్, డీసీపీఓ దినేష్‌కుమార్, శేఖర్, కార్యాలయ సూపరింటెండెంట్ జీవిత, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు సిటీ: ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా ప్రెసిడెంట్ బి.శివలీల, అసోసియేట్ ప్రెసిడెంట్ పి.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ చైతన్య, ట్రెజరర్ సుద్దపల్లి పేరయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.రమణయ్య, సభ్యులు ప్రణీత్‌సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ జిల్లా డైరీ ఆవిష్కరణ

ఏపీటీఎఫ్ డైరీ, ప్రకాశం జిల్లా టేబుల్ క్యాలెండర్‌ను రెయిన్‌బో డెంటల్ కేర్ డైరెక్టర్ డాక్టరు మూడి భగవాన్, 2025 జీవో బుక్‌ను ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేవీజీ కీర్తి మంగళవారం ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.వెంకటరావు, అశోక్‌కుమార్ ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర టేబుల్ స్టిక్కర్లను ఐఫియా సీనియర్ కార్యకర్తలు ఎం.రాఘవరావు, పీవీ సుబ్బారావు, ఏ.అమ్మయ్య ఆవిష్కరించారు.

నూతన డైరీ..

ఏపీటీఎఫ్ నూతన డైరీని జిల్లా కార్యాలయంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు వి.జనార్దన రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు బి.శేషారావు, పి.హనుమంతరావు, కె.తిరుమల, ఏ. లేవి ప్రసాద్, కె.రవి, ఎస్కే ఖాదర్ బాషా, బి.రఘుబాబు, ఎస్కే మౌలాలి, వీరారాఘవు, ఈమని శ్రీను, మధు, పి.సుబ్బారావు, వెంకటరావు, నాగేశ్వరరావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండరును ఆవిష్కరిస్తున్న ఏపీటీఎఫ్ సభ్యులు



క్యాలెండరు, డైరీ ఆవిష్కరిస్తున్న నేతలు

వడ్డెర ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

చీమకుర్తి: వడ్డెర ఉద్యోగుల సంక్షేమ సంఘ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఆ సంఘం నాయకులు తెలిపారు. చల్లా శ్రీనివాస్, డాక్టర్ జి.రవికుమార్, సభ్యులు దేరంగుల వెంకటేశ్వర్లు, గుంజి రాంబాబు, చల్లా రవికుమార్, కుంచాల రాంబాబు, తన్నీరు సుజాత, తమ్మిశెట్టి చిన్నయ్య, స్థానికులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు టౌన్: భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ఎల్బీజీ భవనంలో డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ క్యాలెండర్ ద్వారా దేశం కోసం సర్వం త్యాగం చేసిన నాయకుల జీవితాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం చాలా మంచి ప్రయత్నమని అభినందించారు. యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా చెడు వ్యసనాలకు దూరం ఉండాలని సూచించారు. ప్రభుత్వ సంస్థల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేఎఫ్ బాబు డిమాండ్ చేశారు. పోరాటాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఎస్. సుబ్బారెడ్డి, ఎస్కే హరికృష్ణ, టి. ప్రవీణ్ హేమంత్, వెంకటేష్ పాల్గొన్నారు.